nipuna
Every Wednesday Free Supplement
05.
15 మే 2024
పేజీలు 8

**సుహానిరావు**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లికి చెందిన బోయినపల్లి సుహానిరావు మిస్ టీన్ గెలాక్సీ పేజెంట్ యూకే టైటిల్‌ను గెలుచుకుంది. యూకేలోని వారింగ్టన్ పార్ హాల్‌లో మార్చి 23న నిర్వహించిన ఈ పోటీలో యూకే నలు మూలల నుంచి 25 మంది యువతులు పాల్గొన్నారు. ఈ పోటీల 15వ వార్షికోత్సవంలో ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి దక్షిణాసియా వ్యక్తిగా నిలిచారు ఆమె. ఆమె ఇంతకుముందు 'నాట్యకళా జ్యోతి' బిరుదు పొందింది.

# నౌకా దళం భవిత ఉజ్వలం




**భూమిపై మానవులు మనుగడ సాగించాలన్నా, సురక్షితంగా ఉండాలన్నా సముద్రాలు మన ఆధీనంలోకి రావాలని దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు. ఆయన వ్యాఖ్యలతో అర్థమవుతుంది నౌకాదళం సేవలు దేశానికి ఎంతో కీలకమని. 7500 కి.మీ.ల పైనే ఉన్న సముద్రతీరం ఎన్నో అవకాశాలు అందిస్తుంది. దీనికోసం శిక్షణ పొందినవారి సేవలు అవసరం ఎంతో ఉంది. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకారం నేవీలో నియామకాలు చేపడతారు. పదో తరగతి అర్హతతో కూడా ఈ ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. ఇంటర్‌తో ఆఫీసర్ కూడా అవచ్చు. యూజీ, పీజీలతో కొలువులో చేరవచ్చు. ఎంపికయితే ఆకర్షణీయమైన వేతనంతో పాటు ప్రోత్సాహకాలు అందుకోవచ్చు. ఈ ఉద్యోగాలు రెండు రకాలు.. ఒకటి పదో తరగతి విద్యార్హతతో, మరొకటి ఇంటర్ విద్యార్హతతో అవకాశాలు కల్పించే ఎంట్రీ పోస్టులు, ఉన్నత అవకాశాలు సొంతం చేసే ఆఫీసర్ వంటి ఎంట్రీ ఉద్యోగాలు.**

**మీ అభిరుచులకు సరిపడే వివిధ డిపార్ట్‌మెంట్‌లు, శాఖలు, విభిన్న మార్గాలు నేవీలో ఏమున్నాయో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఈ సమాచారం మీకోసమే.**

అవసరాల వేంకట సాయి ఈశ్వర్

## భారత నావికా దళం

- రక్షణ వ్యవస్థలో భాగమైన భారత నావికా దళం అత్యధిక సిబ్బంది కలిగిన అతిపెద్ద నావికా దళాల్లో ఒకటి.
- కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయానికి భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది.
- ఇండియన్ నేవీ అనేది భారతీయ రక్షణ వ్యవస్థ/ భారత సాయుధ దళంలో నావికాదళానికి చెందినది.
- నావికా దళానికి భారత రాష్ట్రపతి సుప్రీం కమాండర్‌గా వ్యవహరిస్తారు.
- నేవీని కమాండ్ చేసేది చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్.
- 1612, సెప్టెంబర్ 5న ఇండియన్ నేవీని స్థాపించారు.
- శత్రు దేశాల నుంచి దేశ జల సరిహద్దులను కాపాడటమే భారత నావికాదళ ప్రధాన ధ్యేయం.
- శం నో వరుణ– 'వరుణదేవుడు మాకు శుభాన్ని కలిగించు'గాక అనేది నావికా దళం నినాదం.
- దీని హెడ్ క్వార్టర్స్ న్యూఢిల్లీలో ఉంది.
- ధర్మానికి, ధర్మ రక్షణకు, బుద్ధి కుశలత, మేధస్సుకు నిలువెత్తు విగ్రహం, ఫాదర్ ఆఫ్ ఇండియన్ నేవీగా అభివర్ణించే 'ఛత్రపతి శివాజీ' జయంతి సందర్భంగా ఏటా డిసెంబర్ 4న నేవీ డే ని నిర్వహిస్తారు.
- బ్రిటిష్ ప్రభుత్వం దేశాన్ని పాలిస్తున్నప్పుడు 'ది బ్రిటిష్ ఇండియన్ నేవీ'ని ఏర్పరిచారు.
- 1946 నాటికి 78 ఓడలు 2000 సిబ్బందితో నావికా దళం ఉంది.
- దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి 'ఇండియన్ నేవీగా' వాహకాలకు ఇండియన్ నేవల్ షిప్స్ (ఐఎన్ఎస్)గా పేరు పెట్టారు.

## విభాగాలు - శాఖలు




- **ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్**

**హైడ్రో–** సముద్రంలోని అతి క్లిష్టమైన ప్రాంతాల్లో ఉంటూ సముద్రాన్ని సర్వే చేస్తుంటారు హైడ్రోగ్రాఫిక్ ఆఫీసర్లు.

**పైలట్–** సముద్రవాహకాలు, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్స్‌పై నుంచి హెలికాప్టర్, ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్స్‌ను నేవల్ పైలట్స్ ఆపరేట్ చేస్తారు.

**నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్ (అబ్జర్వర్)–** ఇండియన్ నేవీకి సంబంధించిన ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లో కానీ ఆన్‌బోర్డ్ హెలికాప్టర్‌లో కానీ ప్రయాణిస్తారు ఈ ఎయిర్‌బార్న్ అధికారులు.

**లాజిస్టిక్స్–** నేవల్ షిప్స్‌కు లేదా సంబంధిత విభాగాలకు స్టోర్స్ నుంచి సామగ్రి పంపిణీకి పూర్తిగా లాజిస్టిక్స్ అధికారులే బాధ్యత వహిస్తారు. సంబంధిత విభాగాల్లో సుదీర్ఘ అనుభవం, నైపుణ్యం ఉన్నవారికి సివిల్ వర్క్స్‌లో వెళ్లే అవకాశం లేకపోలేదు.

**నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టర్ – నావికా ఆయుధాల ఇన్‌స్పెక్టర్**

- వివిధ ఏజెన్సీల నుంచి, ఇన్‌హౌస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ నుంచి వచ్చిన ఆయుధాలను నేవీకి అందించే పూర్తి బాధ్యత నావికా ఆయుధాల ఇన్‌స్పెక్టర్ తీసుకుంటారు. నాణ్యతా ప్రమాణాలతో దేశీయ భద్రతను పెంచడమే కాకుండా ఆయుధాల విశ్వసనీయత కూడా పెంపొందుతుంది.

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ–** సముద్రయానం చేస్తున్న నావికాధికారులు పంపిన సమాచారాన్ని చేరవేసే సంబంధిత విధులను ఐటీ అధికారులు నిర్వహిస్తారు.

**ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ -** నేవల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, మారీటైమ్ రికాన్నైజాన్స్ ఎయిర్‌క్రాఫ్ట్ (సముద్ర నిఘా విమానం), మల్టీరోల్ హెలికాప్టర్స్, ఎషోర్ (ఒడ్డున ఉన్న వాటిని), ఎఫ్లోట్ (సముద్రంపై ఉన్న వాటిని) వంటి వాటిని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు నియంత్రిస్తారు.

**లా (జడ్జి అడ్వకేట్ జనరల్)**– నేవల్ వ్యవస్థ స్పెక్ట్రంకు సంబంధించి సమస్యల పరిష్కార దిశగా స్వతంత్ర నిర్ణయాలను తీసుకునే అధికారం ఈ జడ్జి అడ్వకేట్ జనరల్‌కు ఉంటుంది.

**స్పోర్ట్స్**– వివిధ శాఖల్లో / విభాగాల్లో ఫిజికల్ ట్రైనర్‌గా స్పోర్ట్స్ ఎంట్రీ అధికారులు వ్యవహరిస్తారు.

**మ్యూజీషియన్–** నావికా దళానికి సంబంధించి జరిగే పలు విశేష కార్యక్రమాలకు నైపుణ్యాన్ని కలిగి ఉన్న బ్యాండ్‌ను ఎంపిక చేసి బ్యాండ్ కన్సర్ట్‌ను నిర్వహించే విధులను మ్యూజీషియన్ అధికారులు చేస్తారు.

## నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ)/ నేషనల్ అకాడమీ (ఎన్ఏ)

### 10+2 - ఇంటర్‌తో

| | | |
|---|---|---|
| నిర్వహణ | - | యూపీఎస్సీ |
| బ్రాంచ్ | - | ఎగ్జిక్యూటివ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ |
| నోటిఫికేషన్ | - | మే లేదా డిసెంబర్‌లో |
| శిక్షణ | - | 3 సం.లు ఎన్డీయే ఖడక్వాస్‌లాలో, ఒక సంవత్సరం ఇతర సెంటర్లలో |
| కాల వ్యవధి | - | 4 సం.లు |

### 10+2 (బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీం

| | | |
|---|---|---|
| నిర్వహణ | - | ఇంటిగ్రేటెడ్ హెడ్‌క్వార్టర్స్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ నేవీ (IHQ MoD (N)) |
| బ్రాంచ్ | - | ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ (ఇంజినీరింగ్ & ఎలక్ట్రికల్) |
| నోటిఫికేషన్ | - | జనవరి లేదా ఆగస్టులో |
| శిక్షణ | - | ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏ) ఎజిమల |
| కాల వ్యవధి | - | 4 సం.లు |

### గ్రాడ్యుయేట్స్ కోసం

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (CDSE)


| | | |
|---|---|---|
| నిర్వహణ | - | యూపిఎస్సీ |
| బ్రాంచ్ | - | ఎగ్జిక్యూటివ్, ఎలక్ట్రికల్ అండ్ ఇంజినీరింగ్ |
| నోటిఫికేషన్ | - | మే లేదా డిసెంబర్‌లో |
| శిక్షణ | - | INA, ఎజిమల |
| కాలవ్యవధి | - | 44 వారాలు |





- **జనరల్ సర్వీస్–** అధికారులు ప్రయాణించే నౌకల్లో/ జలాంతర్గాముల్లో/ ఎయిర్‌క్రాఫ్ట్‌లలో ఉండే మెరైన్ ఇంజినీరింగ్ పరికరాల నిర్వహణ, జాగ్రత్తలను ఇంజినీరింగ్ ఆఫీసర్లు తీసుకుంటారు.
- **నేవల్ కన్‌స్ట్రక్టర్–** యుద్ధనౌకలు, జలాంతర్గాముల నిర్మాణంలో అనుభవజ్ఞులను నేవల్ ఆర్కిటెక్ట్స్ అంటారు.




- **జనరల్ సర్వీస్–** అధికారులు ప్రయాణించే నౌకల్లో/ జలాంతర్గాముల్లో/ఎయిర్‌క్రాఫ్ట్‌లలో ఉండే మెరైన్ ఇంజినీరింగ్ పరికరాల నిర్వహణ, జాగ్రత్తలను మెరైన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అధికారులు తీసుకుంటారు.




- **ఆఫీసర్స్ ఎడ్యుకేషన్ బ్రాంచ్–** సైన్స్, టెక్నికల్, సర్వీస్ వంటి నేవల్ క్యాడెట్స్‌కు సంబంధించి సబ్జెక్టులను బోధించడంలో ఎడ్యుకేషన్ అధికారులు నిమగ్నమై ఉంటారు.




- ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీస్ (పర్మనెంట్ కమిషన్/ AFMC Cadet entry / Army Dental Corps.)
- ఆర్మీ అధికారులకు, జవాన్లకు ఎటువంటి వైద్యసహాయం అందించడానికైనా ఏఎఫ్ఎంసీ అధికారులు విద్యను నేర్చుకొని ఎల్లప్పుడూ సంసిద్ధులై ఉంటారు.